క్లుప్తంగా

వీధి నాటకంలో వీరబ్రహ్మం వచనాలు



ప్రత్యేక వేషధారణతో కళాకారులు

బొంరాస్‌పేట: కాలజ్ఞానిగా పేరొందిన పోతులూరి వీరబ్రహ్మం జీవిత చరిత్ర వీధి నాటకాన్ని మండల పరిధిలోని మెట్లకుంటలో శుక్రవారం రాత్రి ప్రదర్శించారు. శనివారం ఉదయం వరకు సాగిన ఈ ప్రదర్శనలో వీరబ్రహ్మం కాలజ్ఞాన వచనాలు ఆసక్తిగా తిలకించారు. హాస్యపు సన్నివేశాలు అలరించాయి. నాటక ప్రదర్శనలో తబల వెంకటయ్య, హార్మోనియం శివకుమార్, మేకప్, డ్రెసింగ్, సౌండ్ మధుకృష్ణ డ్రామా కంపెనీవారు అందిస్తున్నారు. గతనెల 26 నుంచి ప్రారంభమైన వీధి నాటక ప్రదర్శన ఆదివారం రాత్రి చివరి ప్రదర్శన ఉంటుందని నాటకోపాధ్యాయుడు నారాయణ తెలిపారు.

మూఢవిశ్వాసాలను నిర్మూలిద్దాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్



చిట్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

కొడంగల్ రూరల్: సమాజంలో పెరిగిపోతున్న మూఢవిశ్వాసాలను నిర్మూలిద్దామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం ప్రమాదమని, ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే సమాజసేవపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సోమ్లానాయక్, అధ్యాపకులు ఆర్.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువ వికాసానికి 14 వరకు గడువు

ఎంపీడీఓ విజయలక్ష్మి



మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్కును ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన యువ వికాస దరఖాస్తులకు ఈ నెల 14 వరకు చేసుకోవచ్చని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మీ సేవా కేంద్రాల్లో యువవికాసం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హార్డ్ కాపీలను మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు అందజేయాలన్నారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డు లేదా ఆధాయ, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), వికలాంగులకు (సదరం సర్టిఫికెటు), పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యవసాయ పథకాలకు (పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు), రవాణ పథకాలకు (శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు)లను జతపరుస్తూ ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ తత్వమే మనల్ని రక్షిస్తుంది

ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కరయోగి

పరిగి: రామ తత్వం ప్రపంచానికి ఆదర్శమని కుటుంబ వ్యవస్థ, ఆదర్శ పాలన, పితృ వాక్య పరిపాలన రామాయణం ద్వారా ప్రజలకు తెలిసిందని ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కరయోగి పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో హిందూ ధార్మిక సమితి భాస్కర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైత్ర సత్సంగంలో భాగంగా శ్రీ రామ తత్వాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణం ఈ దేశ మూల సిద్ధాంతాలకు ఆధారభూతమన్నారు. అందుకే భారత రాజ్యాంగ రచన జరిగిన తర్వాత అందులో శ్రీరాముని చిత్రపటాన్ని పెట్టించారని తెలిపారు. తద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తికి రాముడు ఆదర్శంగా నిలవడం గొప్పవిషయమన్నారు. రామ తత్వం మనుషుల్ని ప్రేమించమని తెలియజేస్తుందన్నారు. ఇండోనేషియా లాంటి ముస్లిం దేశాల్లో ప్రతి ఏటా రామలీల నాటకం నడవడం నిదర్శనమన్నారు. బీజేపీ నాయకులు మాధవరెడ్డి, ప్రహ్లాద్‌రావు, నరేందర్‌రెడ్డి, పాండురంగ చారి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాండూరు: బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు



పరిగి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



బంట్వారం: నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యుడు నర్సింహారెడ్డి తదితరులు

సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్

స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఆయన విగ్రహానికి, చిత్రపటానికి రాజకీయనాయకులు, ప్రజా సంఘాల నాయకులు, యువజన సంఘాలు, ప్రభుత్వ అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు మాట్లాడారు. మాజీ ఉప ప్రధానిగా దేశానికి చేసిన ఆయన సేవలు భావి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.



కొడంగల్: నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ ముద్దప్ప, ప్రజా సంఘాల నాయకులు



కొడంగల్ రూరల్: ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, పంపిణీ చేస్తున్న ఆయా సంఘాల నాయకులు



తాండూరు రూరల్: పెద్దేముల్‌లో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



కుల్కచర్ల: మరికల్‌లో నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ తదితరులు



నవాబుపేట: బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు



ధారూరు: బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోమిన్‌పేట: దేవరంపల్లిలో నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి



దుద్యాల్: బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



పరిగి: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



మర్పల్లి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



యాలాల: దేవనూరులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రాష్ట్రానికే రోల్ మోడల్ దుద్యాల్



దుద్యాల్: సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శేఖర్



బొంరాస్‌పేట: బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రాజేశ్‌రెడ్డి, నాయకులు

- అభివృద్ధిలో దూసుకుపోతున్న మండలం
- రూ.5.54కోట్ల పనులకు శంకుస్థాపన

దుద్యాల్: అభివృద్ధిలో దుద్యాల్ మండలం రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరారం నుంచి లగచర్ల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్యాల్ మండలం రాష్ట్రంలోనే ఉత్తమ మండలంగా రూపుదిద్దుకోనుందన్నారు. బీటీ రోడ్లు, వివిధ రకాల కంపెనీలు, మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జోరుగా సాగుతుందన్నారు. అనంతరం గౌరారంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుటి శేఖర్, కొడంగల్ ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మేరుగు వెంకటయ్య, సీసీ వెంకటయ్య, పులిందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి..

మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణం జోరుగా సాగుతుంది. శనివారం దుద్యాల్‌లో రూ. 10లక్షల నిధులతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దుద్యాల్ మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణ, మాజీ సర్పంచ్ ఖాజా, పీనాయర్ కాంగ్రెస్ నాయకుడు సీతారం నాయక్, లగచర్ల అంజి గ్రామస్తులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రోడ్డు సౌకర్యం

బొంరాస్‌పేట: గ్రామాల అభివృద్ధికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూ.4.67కోట్లతో మండల పరిధిలోని సాలిండాపూర్ జెడ్పీ రోడ్డు నుంచి మాలకుంట తండా మీదుగా యాలాల మండలం ముద్దాయిపేట వరకు, రూ.3.61కోట్లతో టేకులగడ్డ తండా నుంచి గురుదోట్ల వరకు, రూ.3.05కోట్లతో బురాన్‌పూర్ నుంచి చెరువుముందలి మీదుగా గుబ్బడితండా వరకు, రూ.84లక్షలతో అప్రోచ్ రోడ్డు నుంచి అపుకుంట తండా వరకు, రూ.2.92కోట్లతో సాలిండాపూర్ నుంచి అచ్యుతాపూర్ వరకు బీటీరోడ్లు నిర్మించే పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలు, ఊర్లకు అన్ని దిక్కులా బీటీరోడ్లు నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, అంజిల్‌రెడ్డి, కిష్టప్ప, భీమయ్యగౌడ్, మల్లికార్జున్, సంతోశ్ నాయక్, దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటబాసుపల్లిలో సీతారాముల కల్యాణం

తాండూరు రూరల్: మండల పరిధిలోని కోటబాసుపల్లి గ్రామంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జాతర నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల కల్యాణాన్ని వీక్షించాలని కోరారు.

శ్రీవారికి పంచామృతాభిషేకం

కొడంగల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన పద్మావతీ సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం స్వామి వారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామివారు భక్తులకు నిజ రూపంలో దర్శనం ఇచ్చారు. పాలు, పెరుగు, తేనే, నెయ్యి, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని మోత్కుపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్ కోట్‌పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ శనివారం రూ.25,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అనిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా రతన్‌సింగ్



రతన్‌సింగ్

తాండూరు రూరల్: పెద్దేముల్ మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా రతన్‌సింగ్‌ను అధికారులు నియమించారు. ఇక్కడ విధులు నిర్వహించిన జర్నప్ప మార్చి 31న ఉద్యోగ విరమణ చేశారు. దీంతో పెద్దేముల్ ఎంపీఓగా పని చేస్తున్న రతన్‌సింగ్‌ను ఇన్‌చార్జి ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రతన్‌సింగ్ ఇన్‌చార్జి ఎంపీడీఓగా కాకుండా ఇన్‌చార్జి డీఎల్‌పీఓతో పాటు పెద్దేముల్ ఎంపీఓగా విధులు నిర్వహిస్తుండడం గమనార్హం.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

కొత్తూరు: మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలో ఇటీవల పూర్తయిన సీసీరోడ్డులో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఆయన శనివారం పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా ప్రజలు, నాయకులు అభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలకు అనుగుణంగా ఉండాలన్నారు. తర్వాత తమ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఒకటిగా ఉండాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు లబ్ధి



తాండూరు రూరల్: సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కుల్కచర్ల: అడవివెంకటాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు



బొంరాస్‌పేట: సన్నబియ్యం పంపిణీ చేస్తున్న శేరి రాజేశ్‌రెడ్డి

తాండూరు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు లబ్ధి చేకూరుతుందని గ్రామ కమిటీ అధ్యక్షుడు మున్నెప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు మండలం గోనూర్‌లో రేషన్ దుకాణంలో సన్న బియ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి సీఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, మల్లప్ప, కిషోర్, ఆనంద్, మల్లేశ్, తుల్జప్ప, చంద్రప్ప, వినోద్, పరుశురాం, వెంకటప్ప, అనంతప్ప, బందెప్ప, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

కుల్కచర్ల: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్, సేవాలాల్ సేన పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్‌లు పేర్కొన్నారు. అడవివెంకటాపూర్‌లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్య శ్రీను, చత్ర్యనాయక్, తుకారం, చుక్కయ్య, రవి, అలీ, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేటలో..

బొంరాస్‌పేట: ×సన్నబియ్యం దాత సుఖీభవ× అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజల దీవిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాందార్‌పూర్‌లో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సన్నబియ్యం తినే భాగ్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, గ్రామ అధ్యక్షుడు పని వెంకటయ్య, భీమయ్యగౌడ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి..

దోమ: సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. తిమ్మాయిపల్లి గ్రామంలో డీలర్ యాబద్దీన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ బంగ్ల యాదయ్యగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.